News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :139 | ఖమ్మం | ఆదివారం, జూన్ 28, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# మరో పేపర్ లీక్ బట్టబయలు

మహారాష్ట్రలో 24 గంటలముందే టెట్ పేపర్ లీక్

## నేటి టెట్ పరీక్షను రద్దు చేసిన అధికారులు



దేశంలో పరీక్ష పేపర్ల లీకేజీల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా మహారాష్ట్రలో 'ఉపాధ్యాయ అర్హత పరీక్ష' టెట్ పేపర్.. పరీక్షకు 24 గంటల ముందే లీక్ కావడం కలకలం రేపింది. ఆదివారం జరగాల్సిన ఈ పరీక్షను పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు మహారాష్ట్ర పరీక్షల మండలి ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. పరీక్షల ప్రక్రియలో పారదర్శకత, నమ్మకత్వాన్ని కాపాడేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు మండలి స్పష్టం చేసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. థానే రీజియన్ పరిధిలో టెట్ క్వశ్చన్ పేపర్ లీక్ అయినట్లు శనివారం తెల్లవారుజామున పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీనిపై వెంటనే స్పందించిన భివండీ పోలీసులు ఒక రహస్య స్థావరంపై దాడి చేశారు. అక్కడ కొందరు వ్యక్తులు సీల్డ్ టెట్ క్వశ్చన్ పేపర్ ప్యాకెట్‌కు సంబంధించిన పేజీలను కలిగి ఉండడాన్ని గుర్తించారు. వెంటనే పరీక్షల మండలి అధికారులను పిలిపించి ఆ పేజీలను అసలు ప్రశ్నపత్రంతో సరిపోల్చి చూశారు. అవి లీక్ అయిన ఒరిజినల్ పేపరేనని తేలడంతో భివండీ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,028 కేంద్రాలలో రేపు (ఆదివారం) జరగాల్సిన ఈ పరీక్ష కోసం సుమారు 4.28 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేసుకుని, కేంద్రాలకు బయలుదేరే సమయానికి పేపర్ లీక్ కారణంగా పరీక్ష వాయిదా పడడంతో లక్షలాది మంది అభ్యర్థులు తీవ్ర నిరాశకు, ఆందోళనకు గురవుతున్నారు.






హోటళ్లలో గృహ వినియోగ గ్యాస్..?

స్థానికుల ఆరోపణల ప్రకారం, కొంతమంది హోటళ్లలో కమర్షియల్ గ్యాస్‌కు బదులుగా గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లనే ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది నిజమైతే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమే కాకుండా, అసలు అర్హులైన వినియోగదారులకు కూడా ఇబ్బందులు కలిగించే అంశమని ప్రజలు అంటున్నారు.

# సామాన్యుడి నడ్డి విరుస్తున్న గ్యాస్ దందా..!

## ఎవరి అండతో ఈ అక్రమాలు..?

- గ్యాస్ మాఫియా గుప్పెట్లో వినియోగదారులు..!
- ఇంటింటికి చేరాల్సిన గ్యాస్ ఒకేచోట పంపిణీ...దీని వెనుక అసలు అంతర్యం ఏమిటి?
- బ్లాక్ మార్కెట్, అదనపు వసూళ్లు, గృహ గ్యాస్ దుర్వినియోగంపై తీవ్ర ఆరోపణలు
- సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..? ఇకనైనా జిల్లా అధికారులు స్పందిస్తారా..?

**CK న్యూస్ ప్రతినిధి ఏన్కూరు :** ప్రభుత్వం సామాన్య ప్రజలకు సౌకర్యంగా ఉండేలా ఇంటింటికీ గృహ వినియోగ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను సరఫరా చేసే విధానాన్ని అమలు చేస్తున్నప్పటికీ, ఏన్కూరు మండలంలో ఆ నిబంధనలు అమలు కావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంటి వద్దకు గ్యాస్ సిలిండర్ అందించాల్సిన ఏజెన్సీలు ఒకేచోట సిలిండర్లను దించి, వినియోగదారులనే అక్కడికి పిలిపించి పంపిణీ చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

దీంతో ప్రతిరోజూ వ్యవసాయ, కూలీ పనులకు వెళ్లే ప్రజలు తమ పనులను వదిలిపెట్టి ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్యాస్ కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ప్రభుత్వం కల్పించిన "డోర్ డెలివరీ" సేవను పక్కనబెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వెనుక అసలు కారణాలేమిటని ప్రశ్నిస్తున్నారు.

వివరాలు 2లో..








# రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

## గుజరాత్‌లో ట్యాక్సీ సేవలు ప్రారంభించిన అమిత్ షా

రెండేళ్లల్లో 500 నగరాలకు ఈ ట్యాక్సీ సేవలు విస్తరిస్తాయని హోం మంత్రి అమిత్ షా చెప్పారు. గుజరాత్‌లో తాజాగా భారత్ ట్యాక్సీ సేవలను ఆయన ప్రారంభించారు. కోఆపరేటివ్ మోడల్‌లో డ్రైవర్లే భాగస్వాములుగా ఉండే ఈ యాప్ ప్రారంభ వేడుకల్లో హోం మంత్రి ప్రసంగిస్తూ ట్యాక్సీ సేవలు ప్రస్తుతం నిత్యావసరంగా మారాయని అన్నారు. భారత్ ట్యాక్సీలో ఇలాంటి శ్రమదోపిడీ ఉండదని హోం మంత్రి హామీ ఇచ్చారు. ఒక న్యాయమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని అన్నారు. ఇటీవల కాలంలో ఈ రంగం గణనీయంగా విస్తరించిందని అన్నారు. ప్రస్తుతం ద్విచక్రవాహనాలు కూడా బైక్ ట్యాక్సీలుగా కుంభమేళా లాంటి భారీ ఈవెంట్స్‌లో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ప్రైవేటు రైడ్ హెయిలింగ్ యాప్స్‌పై కూడా విమర్శలు గుప్పించారు. కార్పొరేట్ యాప్‌లు ఒక క్రమపద్ధతితో శ్రమదోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. రవాణా ఆపరేటర్లను డ్రైవర్లుగా పిలవడం కంటే సారథులని పిలుస్తానని చెప్పారు. ప్రైవేటు ఆపరేటర్లే అధిక శాతం లాభాలు దండుకుని వర్కర్లను వేధించిన ఘటనలు ఉన్నాయని అన్నారు. వినియోగదారులు, డ్రైవర్లకు ఎలాంటి నష్టం చేకూర్చని వ్యవస్థ ఇదేనని అన్నారు. ఇప్పటికే 7 లక్షల మంది

వివరాలు 2లో..

# నేడు పల్స్ పోలియో కార్యక్రమం

### చిన్నారులకు పోలియో చుక్కలకు ఏర్పాట్లు



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ ఆదివారం పల్స్ పోలియో నిర్వహించనున్నారు. అయిదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలోని నవజాత శిశువులు మొదలుకుని 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి

వివరాలు 2లో..

# ప్రపంచాన్ని ఆకర్షిస్తున్న తెలంగాణ రైజింగ్

## నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు

## ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

తమ ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్' విజన్ దేశీయ, అంతర్జాతీయ సంస్థల దృష్టిని ఆకర్షిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణలో శిక్షణ పొందిన యువతకు ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయని వివరించారు. ఈ మేరకు సీఎం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇటీవల జరిగిన నియామకాల్లో ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థలో 47 మంది యువకులు ఉద్యోగాలు పొందారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పుణెలోని టాటా మోటార్స్ యూనిట్‌లో 36 మంది విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పుకొచ్చారు. అలాగే

వివరాలు 2లో..



# పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు తేడా తెలియదా?

## బాధ్యతాయుత పదవిలో ఉన్న ఎంపి ఇలాగేనా వ్యాఖ్యలు

## అసదుద్దీన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ భారత పాస్‌పోర్టులు, పౌరసత్వంపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక ప్రజాప్రతినిధిగా, న్యాయవాదిగా ఉన్న అసదుద్దీన్‌కు పాస్‌పోర్టుకు, పౌరసత్వానికి మధ్య ఉన్న చట్టపరమైన తేడాలు తెలిసి ఉండాలని ఆయన హితవు పలికారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారు బాధ్యతాయుతంగా మాట్లాడాలని పేర్కొన్న కిషన్ రెడ్డి.. ప్రజలను తప్పుదారి పట్టించే ముందు అసదుద్దీన్ ఒవైసీ పౌరసత్వ చట్టం1955, పాస్‌పోర్ట్ చట్టం1967లను మరోసారి క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. అసదుద్దీన్ వ్యాఖ్యలు చట్టంపై ఆయనకున్న

వివరాలు 2లో..

# ముంబైలో భారీ ఉగ్రకుట్ర భగ్నం

## విషపు గుళికల పంపిణీని భగ్నం చేసిన పోలీసులు

ముంబై పోలీసులు తాజాగా భారీ కుట్రను భగ్నం చేశారు. మొహర్రం ఊరేగింపు సందర్భంగా ప్రజలకు ఎలుకల మందు నింపిన విషపు గుళికలు పంపిణీ చేసేందుకు ప్రయత్నించిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 14,900 విషపు గుళికలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని ఫయాజ్ ప్రేమ్‌జీగా గుర్తించారు. అతడు పుణెలోని విమాన్ నగర్ ప్రాంతంలో ఉంటున్నాడని చెప్పారు. పెయింట్ షాపు నిర్వహిస్తాడని తెలిపారు. నిందితుడు కొన్ని రోజులుగా ముంబైలోని డోంగ్రీ ప్రాంతంలోని ఒక డార్మిటరీలో ఉంటున్నట్టు పోలీసులు గుర్తించారు. జేజే, బైకుల్లా ప్రాంతాల మీదుగా మొహర్రం ఊరేగింపు వెళుతున్న సమయంలో నిందితుడు అక్కడున్న వారికి విషపు గుళికలను పంచే

వివరాలు 2లో..

# ముగ్గురు సిఎంలు ఏం మాట్లాడుకున్నారు?

## ఆ చీకటి ఒప్పందం ఏమిటో ప్రజలకు చెప్పండి

## తెలంగాణ హక్కులకు భంగంవాటిల్లేలా రేవంత్ నిర్ణయాలు

## మరోమారు విమర్శలు గుప్పించిన హరీష్ రావు

ఇటీవల కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన చీకటి ఒప్పందాలు ఏంటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో మూడు రాష్ట్రాల సీఎంలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురే కూర్చుని ఏం ఒప్పందాలు చేసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఏపీలో గుండ్రేవుల ప్రాజెక్టులు కడతామంటుంటే మన ముఖ్యమంత్రి చారిత్రక ఒప్పందం అంటూ సంబరాలు

వివరాలు 2లో..





**సి కె న్యూస్** ఈరోజు మొహరం పండుగ సందర్భంగా రుయ్యాడి గ్రామములో సవారి బంగ్లా లో పిరిలాని దర్శించుకొని పూజలు చేసిన డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్.మాజీ ఎంపీ సోయం బాపురావ్. మున్సిపల్ చేర్మెన్ బండారి అనూష సతీష్ . లైబ్రరి చైర్మన్ మల్లెపూల నరసయ్య. మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి. మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి. మాజీ జెడ్పిటిసిలు గోక గణేష్ రెడ్డి. దీ బాపన్న.మాజీ ఎంపీపీ ఖ లక్ష్మి రాజేశ్వర్. మండల పార్టీ అధ్యక్షులు కే ప్రతాప్. దౌలత్. ఎ విట్టల్.రుయ్యాడి సర్పంచ్ ఉడుగు రాకేష్. వార్డు సభ్యులు. మార్కెట్ డైరెక్టర్లు.కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమన్న.అనిల్. సంజయ్. వెంకన్న యాదవ్.రమేష్ రెడ్డి. పాండురంగ్. శివుడు.రుయ్యాడి గ్రామ నాయకులు పాల్గొన్నారు

## దేవుల్ నాయక్ తాండ గ్రామంలో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తా
- అన్నగా అండగా ఉంటా - ఏ సహకారం కావాలన్న అందిస్తా
- అర్హులైన ప్రతీ పేదవారికి ఇండ్లు మంజూరు చేస్తా



**సి కె న్యూస్** నెరడిగొండ మండలంలోని రోల్ మామడ గ్రామ పంచాయతీ పరిధిలోని దేవుల్ నాయక్ తాండ గ్రామంలో శనివారం గ్రామ ఆడపడుచుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. తమ ఆహ్వానం మేరకు గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... గ్రామంలో నెలకొన్న సమస్యలను చూడడం జరిగిందని కచ్చితంగా వాటికి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. గ్రామంలో కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పిస్తానన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు కమిటీ హాల్ మంజూరు చేస్తానని గ్రామస్తులు ఐక్యమత్యంతో ఉంటే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాథోడ్ సజన్, నెరడిగొండ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మండల కన్వీనర్ శివారెడ్డి, సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ నాగేందర్, నెరడిగొండ ఉప సర్పంచ్ గులాబ్, మాజీ సర్పంచ్ గులాబ్, సాబ్లే సంతోష్, నాయక్ మాన్ సింగ్, కరొబారి గణపత్, యాదవ్ రావ్ తదితరులు ఉన్నారు.

**ఆదిలాబాద్‌లోని 'అమాన్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో, 'యౌమ్-ఎ-ఆషూరా' (మొహర్రం 10వ రోజు) సందర్భంగా మానవత్వం, సేవాభావం మరియు సాటి మనుషుల పట్ల శ్రద్ధను చాటుతూ ఆదిలాబాద్‌లోని రిమ్స్ (=Xమీ) ఆసుపత్రి చిన్నారుల వార్డులో పండ్లు మరియు అల్పాహారం పంపిణీ చేయబడ్డాయి.**



**సి కె న్యూస్** ఈ కార్యక్రమం వీరి సమక్షంలో నిర్వహించబడింది:
సాజిద్ ఖాన్ సాహబ్, మాజీ ఐజజ అధ్యక్షుడు, ఆదిలాబాద్
అర్ఫాత్ ఖాన్, అధ్యక్షుడు, అమాన్ ఫౌండేషన్ ఆదిలాబాద్
షాహిద్ అలీ, చైర్మన్, మైనారిటీ విభాగం, ఆదిలాబాద్ జిల్లా
కె. పరమేశ్వర్, చైర్మన్, ɹాజ విభాగం, ఆదిలాబాద్ జిల్లా
త్యాగం, మానవత్వం, ఐక్యత మరియు నిస్వార్థ సేవా భావనలను పాటించేలా 'యౌమ్-ఎ-ఆషూరా' స్ఫూర్తి మనందరికీ ప్రేరణనిచ్చుగాక

# వనపర్తిలో పల్స్ పోలియో చైతన్య ర్యాలీ

**సి కె న్యూస్ వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**వనపర్తి, నేడు: చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.
జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి నేతృత్వంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొని "రెండు చుక్కలు... చిన్నారికి రక్షణ" అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 0–5 ఏళ్లలోపు 46,150 మంది చిన్నారుల కోసం 343 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. 1,300 మంది సిబ్బందిని అందుబాటులో ఉంచామని చెప్పారు. పుట్టిన బిడ్డ నుండి 5 ఏళ్లలోపు ప్రతి చిన్నారికి దగ్గరలోని ప్రభుత్వ కేంద్రంలో ఉచితంగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.
పోలియో లేని సమాజాన్ని నిర్మించాలని, ప్రతి చిన్నారి నవ్వు వెనుక ఆరోగ్యమైన రేపు ఉండాలన్నదే ఈ కార్యక్రమ ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు.



## వరి సాగు తగ్గించి ఉద్యాన పంటల వైపు రైతులు దృష్టి మళ్లించాలి: డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి:**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మోజర్లలోని వైఎస్సార్ హార్టికల్చర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. వీణ జోషి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.
ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగును తగ్గించి ఉద్యాన పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మానవ నాగరికతలో వ్యవసాయానికి ముందే ఉద్యాన పంటల వినియోగం ప్రారంభమైందని పేర్కొంటూ హార్టికల్చర్ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.
ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో హార్టికల్చర్ రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పించి, అగ్రికల్చర్ నుంచి హార్టికల్చర్‌ను వేరు చేసి కళాశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. మోజర్లలో హార్టికల్చర్ కళాశాల ఏర్పాటుకు తన వంతు కృషి చేశానని గుర్తు చేసుకున్నారు.
కృష్ణా, గోదావరి జలాలను వినియోగించి పాలమూరు ప్రాంత అభివృద్ధికి వైఎస్సార్ అనేక సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని, ప్రస్తుతం పాలమూరు–-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే ప్రజావాణి ద్వారా 175 ఉద్యానవన విస్తరణ అధికారుల పోస్టులు మంజూరు చేయించినట్లు తెలిపారు.
విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. మోజర్ల హార్టికల్చర్ కళాశాల రాష్ట్రానికి ఉత్తమ ఉద్యానవన శాస్త్ర నిపుణులను అందించే కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు.
వార్షికోత్సవంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ డీన్ డా. చిన, అసోసియేట్ డీన్ డా. వీణ జోషి, ప్రొఫెసర్లు షాహనాజ్, రాజశేఖర్, వెంకటస్వామి, కళాధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, కాంగ్రెస్ నాయకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభం.. గంగమ్మ తల్లి పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన . లింగాల కమల్ రాజ్.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం బోప్పారం గ్రామంలో జరుగుతున్నటువంటి ధ్వజస్తంభం, గంగమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు.ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి బోడ్డు వెంకట్రామయ్య, రైతు నాయకులు మంకెన రమేష్, మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, మాజీ ఎంపీపీ పెనుగోటి రత్నాకర్, జగన్నాధపురం నాయకులు రాధ, షేక్ సిలార్ సాహెబ్, రేకం వెంకటేశ్వర్లు, సర్పంచ్ షేక్ రహమతుల్ల, సంజీవరావు, పెద్ద లింగ, చిలికేసి వెంకటేశ్వర్లు,జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## తన సొంత భూమి కోసం ముప్పు తిప్పలు పడుతున్న, సుధీర్ రావు, తెలంగాణ క్లాసికల్ డాన్సర్

**సి కె న్యూస్ జూన్ 27 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామంలో భూవివాదం తారస్థాయికి చేరింది. తనకు న్యాయం చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ తోట నాగరాజును ఆశ్రయించినట్లు బాధితుడు సుధీర్ రావు తెలిపారు.



తాను 2013 సంవత్సరంలో భూమిని కొనుగోలు చేశానని, అందుకు సంబంధించిన అన్ని పత్రాలు తన వద్ద ఉన్నాయని సుధీర్ రావు పేర్కొన్నారు. తనకు భూమి విక్రయించిన వ్యక్తి కూడా తన హక్కులకు సంబంధించిన విషయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.
అయితే కొంతమంది వ్యక్తులు ఎలాంటి సరైన పత్రాలు లేకుండానే భూమిపై హక్కులు ఉన్నట్లు చెబుతూ తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మణుగూరు కనకయ్య అనే వ్యక్తి నా సొంత భూమి కబ్జాకు ప్రయత్నిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు.
ఈ విషయంపై అధికారులను ఆశ్రయించినప్పటికీ సరైన న్యాయం జరగడం లేదని సుధీర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. తన వద్దకు వచ్చిన వ్యక్తులు పత్రాలు సక్రమంగా ఉన్నాయని చెప్పినప్పటికీ, తరువాత పరిస్థితులు మారాయని ఆరోపించారు. సీఐ స్థాయిలో కూడా న్యాయం జరుగుతుందని భావించానని, కానీ సమస్య పరిష్కారం కాలేదన్నారు.
తాను హన్మకొండలో క్లాసికల్ డాన్సర్‌గా జీవనం సాగిస్తున్నానని, భూమి వివాదం కారణంగా రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని తెలిపారు. తనకు సంబంధించిన హక్కులు, ఆధారాలు ఉన్నప్పటికీ న్యాయం దక్కకపోవడం బాధాకరమన్నారు.ఈ వ్యవహారంపై డీజీపీ, ఏసీపీ తదితర ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు సుధీర్ రావు తెలిపారు. తనకు న్యాయం చేయాలని, తన భూమిని కాపాడాలని కోరారు. ఈ విషయంపై ధర్మసాగర్ సీఐ శ్రీధర్ రావు, పెద్దపెండ్యాల గ్రామ సర్పంచ్ తోట నాగరాజు దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.
భూమి వివాదంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు. సి ఐ, లక్ష సర్పంచ్ తోట నాగరాజు తన వద్ద లక్ష రూపాయలు తీసుకోవడం జరిగిందనీ అన్నారు

## పేరెంట్స్.. ఇది మరవకండి!!!



**సి కె న్యూస్** జూన్ 28న దేశవ్యాప్తంగా 'పల్స్ పోలియో' కార్యక్రమం నిర్వహించనున్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం తప్పనిసరి. ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, బస్టాండ్లలో ప్రత్యేక బూత్లు ఏర్పాటు చేశారు. ఆదివారం కుదరకపోతే సోమ, మంగళవారాల్లో సిబ్బంది మీ ఇళ్లకే వస్తారు. ఇదివరకు వేయించినా ఇప్పుడు మరోసారి వేయించాలని ఆరోగ్య శాఖ సూచించింది.కావున నిర్లక్ష్యం చేయకుండా తప్పక పోలియో చుక్కలు వేయించండి.

## ɹాX= లో పాలుగున్న మండల కన్వీనర్ మేరుగు భోజన్న,ఉప సర్పంచ్ పూర్ణ విజయ రెడ్డి



**సి కె న్యూస్** బోథ్ మండల కేంద్రంలోని 251 పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక సమగ్ర సవరణ ɹాజూవఎఖుశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ (ɹా×=)
కార్యక్రమంలో దీూా బట్టి లక్ష్మి,షేక్ అబూద్ నాయకులు పాల్గొన్నారు
ఈ సందర్భంగా నాయకులు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి బీఎల్ఓలతో కలిసి ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు తప్పనిసరిగా నమోదు కావాలని, నమోదైన వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సవరించుకోవాలని, కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ద

## గిరిజన కేంద్ర గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపి జి. నగేష్ ఎమ్మెల్యే వీడు మా బొజ్జు గారు.



**సి కె న్యూస్** గిరిజన సహకార సంస్థ ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉట్నూరు కేంద్రంలో గిరిజన కేంద్ర గ్రంథాలయ భవనానికి ఈరోజు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ: గోడం నగేష్ గారు ఖానాపూర్ శాసనసభ్యులు వేడుమా భోజ్జు గారితో కలిసి శంకుస్థాపన చేశారు.
ఈ కార్యక్రమంలో వారితో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు జివి రమణ తదితరులు పాల్గొన్నారు.

# గట్టు మండలంలో అంతం పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం అంతం పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు హాజరయ్యారు.

గట్టు మండలం పరిధిలో అంతం పల్లి గ్రామంలో లి శ్రీమతి ఒశ్రీ గోవిందమ్మ సవారీలి కు మంజూరు కావడం జరిగినదిలి . నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే గారు కానుకను అందజేశారు .

ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

అనంతరం గట్టు మండలం పరిధిలో అంతంపల్లి గ్రామ సర్పంచ్ శంకరమ్మ దానయ్య వారి నూతన గృహప్రవేశం ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారు హాజరై సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొని స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగింది.

ఇంటి యజమాని సర్పంచ్ గారికి ఎమ్మెల్యే గారు కానుకను అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు .

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, మాజీ ఎంపీపీ విజయ్, సర్పంచ్ వీరేష్ నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, నరసింహులు, జయరాం గౌడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభ విజయవంతానికి సన్నాహక సమావేశం





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఈ నెల 30వ తేదీన జగన్నాథపురం గ్రామం మత్కేపల్లి క్రాస్ రోడ్‌లో జరగనున్న సీఎం రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేసేందుకు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిలిగొండ గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జోనల్ ఇంచార్జ్ మడుపల్లి.భాస్కర్ గౌడ్ గారు మాట్లాడుతూ సభకు గ్రామంలోని నుంచి రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చేలా కార్యాచరణ రూపొందించాలి అని. గ్రామంలోని విస్తృత ప్రచారం చేపట్టి సభను విజయవంతం చేయాలని నాయకులుకు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణమూర్తి, జోనల్ ఇంచార్జ్ మడుపల్లి భాస్కర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పులు గోవిందరావు, వందనం సర్పంచ్ ఆవులు నాగేశ్వరావు గ్రామ మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి , ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్, జోనల్ ఇంచార్జ్ పంది.మురళి, 1వవార్డు మెంబర్ పామర్తి రామకృష్ణ,10వ మెంబర్ గడ్డం. రామరావు, 2వ వార్డ్ మెంబర్ చాట్ల నాగరాజు, సీనియర్ నాయకులు సత్యం, లక్ష్మయ్య, వీరభద్రం, వెంకటి, జయరాజు, వెంకయ్య, పంతులు, అనిల్, బజ్జూరి రమేష్, ఇమ్మడి శ్రీను కోనకంచి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా యంత్రాంగం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఈ నెల 30వ తేదీన చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్ లో నిర్వహించనున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి బహిరంగ సభ మరియు రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించింది.

ఈ సందర్భంగా సభా ప్రాంగణం, రైతు అగ్రి షో స్టాల్స్, రైతు ఆశీర్వాద స్టాల్స్, పార్కింగ్ ప్రాంతాలు, వాహనాల రాకపోకల మార్గాలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ (సీపీ), ఇతర ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు.లి

అనంతరం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సభా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, సభను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, సీపీ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ సవరణ ప్రక్రియ పకడ్బందీగా సాగాలి గద్వాల్ జిల్లా అదనపు కలెక్టర్ గారు..



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

పట్టణ ప్రాంతంలోని 22, 23 వార్డులలో బూత్ నెంబర్ ట219ఊ బూత్ నెంబర్ ట221ఊ లో బి ఎల్ ఓ లు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ను జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ సార్ గారు 22వ వార్డు కౌన్సిలర్ లత వంట భాస్కర్ గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు

బిఎల్ఓ లు ఇంటింటికి ఎన్యూమరేషన్ పత్రాలు అందించి ఓటర్ జాబితా ప్రక్రియ సమగ్ర సవరణ ప్రక్రియను పకడబందిగా పూర్తి చేయాలని కోరారు..

కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం తప్పులు లేని ఓటర్ జాబితా రూపకల్పనే లక్ష్యంగా బిఎల్ఓ లు పనిచేయాలని సూచించారు...

వారి వెంట బి బిఎల్ఓ బిఎల్ఎ ల సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు...

## ఎస్ఐఆర్ కార్యక్రమంపై ఓటర్లకు అవగాహన కల్పించిన 12వ వార్డు కౌన్సిలర్ లతా రామకృష్ణ, బీఎల్ఓ ఎస్ అరుణ.....



**సీకే న్యూస్ ప్రతినిధి గద్వాల** :గద్వాల పట్టణంలోని 12వ వార్డు గంటవీధి, వేదనగర్ ప్రాంతాలలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా 12వ వార్డు కౌన్సిలర్ లతా రామకృష్ణ, బీఎల్ఓ ఎస్. అరుణ, బీఎల్ఏలు శ్రీనివాసులు తదితరులు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిఎల్వో ఎస్. అరుణ ఓటర్లతో మాట్లాడి ఎస్ఐఆర్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే వారు, చిరునామా మార్పులు, పేరు లేదా ఇతర వివరాలలో సవరణలు అవసరమైన వారు తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫారాలను నింపి సమర్పించాలని తెలిపారు.

ఓటర్లకు ఫారాలు నింపే విధానం, అవసరమైన పత్రాలు, దరఖాస్తు ప్రక్రియ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఓటర్లకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎంతో అవసరమని వివరించారు.

12వవార్డు కౌన్సిలర్ లతా రామకృష్ణ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడి విలువైన హక్కు అని, ఎవరూ తమ పేర్లు ఓటరు జాబితాలో లేకుండా ఉండకూడదని అన్నారు. అందుకే ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఎల్ఓ ఎస్. అరుణ, బీఎల్ఏలు శ్రీనివాసులు మరియు ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. ఓటర్లు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# జోగులాంబ గద్వాల జిల్లాలో 73 అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**సికె న్యూస్ ప్రతినిధి గద్వాల్** సమయం ప్రతినిధి: గద్వాల (జూన్ 27): జోగులాంబ గద్వాల జిల్లాలోని మూడు ఐసీడీఎస్ (×జఖా) ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న 64 అంగన్‌వాడీ టీచర్, 9 గిరిజన ప్రాంతాల అంగన్‌వాడీ ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 73 పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రాజెక్టుల వారీగా ఖాళీల వివరాలు:

ఐసీడీఎస్ గద్వాల అర్బన్ ప్రాజెక్ట్: 28 అంగన్‌వాడీ టీచర్ పోస్టులు, 5 ఆయా పోస్టులు (మొత్తం 33)

ఐసీడీఎస్ మల్దకల్ ప్రాజెక్ట్: 22 అంగన్‌వాడీ టీచర్ పోస్టులు, 4 ఆయా పోస్టులు (మొత్తం 26)

ఐసీడీఎస్ మానవపాడు ప్రాజెక్ట్: 14 అంగన్‌వాడీ టీచర్ పోస్టులు

ముఖ్యమైన సమాచారం:

దరఖాస్తుల స్వీకరణ: జూన్ 29 నుండి జూలై 8వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు.

దరఖాస్తు విధానం: కేవలం ఆన్‌లైన్ ద్వారా సమర్పించిన దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు.అధికారిక వెబ్‌సైట్: అర్హతలు, నిబంధనలు, పూర్తి వివరాల కోసం అభ్యర్థులు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిక వెబ్‌సైట్ హ్ట్జాం://ఴఴఴ.ఴఽఎష్.స్త్ర.అఆఽ.ఆఅ/ ను సందర్శించాల్సి ఉంటుంది.ఈ నియామక ప్రక్రియను ఏ దశలోనైనా రద్దు చేసే పూర్తి అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుందని ప్రకటనలో స్పష్టం చేశారు. అర్హత గల స్థానిక మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## త్యాగానికి ప్రతీక పీర్ల పండుగ వేడుకల్లో హాజరైన ఎమ్మెల్యే గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల్** :ఈ గద్వాల జిల్లా కేంద్రంలోని గంజి పేటలోని బీ-బీ ఫాతిమా ను మొహర్రం పండుగ సందర్భంగా ఏర్పాటు చేసి పీర్ల ను దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు

ఎమ్మెల్యే గారికి మైనార్టీ సోదరులు, నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారులి .

ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలు, హిందువులు కలిసి మెలిసి సోదర భావంతో నిర్వహించే ఘనంగా నిర్వహించుకునే పండగ పీర్ల పండుగ నిర్వహించు కొని ప్రజలందరూ ప్రజల మధ్య ఐక్యతను, సఖ్యతను గంగా జమునా తేహబీబ్ ను అని తెలిపారు.

అల్లా ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ అల్లాను కోరుకోవడం జరిగినది.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ చంద్రశేఖర్, ఎని సత్యం, మాజీ కౌన్సిలర్ తుమ్మల నర్సింహులు యాదవ్ , ఌఘ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర, నాయకులు బంగి సుదర్శన్, ఇలియాస్, లక్ష్మణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ గద్వాల జిల్లా కేంద్రంలోని గంజి పేటలోని బీ-బీ ఫాతిమా ను మొహర్రం పండుగ సందర్భంగా ఏర్పాటు చేసి పీర్ల ను దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు

ఎమ్మెల్యే గారికి మైనార్టీ సోదరులు, నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారులి .

ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలు, హిందువులు కలిసి మెలిసి సోదర భావంతో నిర్వహించే ఘనంగా నిర్వహించుకునే పండగ పీర్ల పండుగ నిర్వహించు కొని ప్రజలందరూ ప్రజల మధ్య ఐక్యతను, సఖ్యతను గంగా జమునా తేహబీబ్ ను అని తెలిపారు.

అల్లా ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ అల్లాను కోరుకోవడం జరిగినది.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ చంద్రశేఖర్, ఎని సత్యం, మాజీ కౌన్సిలర్ తుమ్మల నర్సింహులు యాదవ్ , ఌఘ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర, నాయకులు బంగి సుదర్శన్, ఇలియాస్, లక్ష్మణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల ప్రాణ ప్రతిష్ట ఢ దేవర మహోత్సవానికి హాజరైన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

**బాసు హనుమంతు నాయుడు గారు**

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :

ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం రేవులపల్లి గ్రామంలో సవారమ్మ,కర్రెమ్మ,సరస్వతి,మాశమ్మ అమ్మవార్ల దేవతల ప్రాణ ప్రతిష్ట మరియు దేవర మహోత్సవం సందర్భంగా అమ్మవారిలని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,కొబ్బరికాయ కొట్టి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవార్ల ఆశీస్సులను పొందారు... అనంతరం,బాసు హనుమంతు నాయుడు గారిని గ్రామ నాయకులు శాలువతో ఘనంగా సత్కరించారు...

అంతక ముందు,బాసు హనుమంతు నాయుడు గారిని బాణా సంచాకాలుస్తూ, పార్టీ నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

గ్రామా ప్రజలందరికీ శ్రీ సవారమ్మ,కర్రెమ్మ,సరస్వతి,మాశమ్మ అవ్వ దేవర మహోత్సవం శుభాకాంక్షలు తెలిపారు....

గ్రామంలోని గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామానికి ఎలాంటి చెడుగాలి సుఖకుండా గ్రామంపై ఎలాంటి నరదృష్టి రాకుండా గ్రామదేవతలు కాపాడడం జరుగుతుంది అని అన్నారు.గ్రామంలో దేవర సందర్భంగా ప్రతి ఇంట్లో పండగ వాతావరణం నెలకొందని అని అన్నారు.గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు మరియు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని



ప్రార్థించినట్లు తెలిపారు....

ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి ,వెంకటేష్ నాయుడు,రాఘవేంద్ర,ముని రెడ్డి,డ్యామ్ శ్రీను, చంద్రశేఖర్, మణివర్ధన్ రెడ్డి,కృష్ణయ్య,సూరి,మోనేష్, సోమశేఖర్ రెడ్డి,రాము,జాంపల్లి భరత్ సింహారెడ్డి,మహదేవప్ప,హరి,మాలిక్,వినయ్, నరసింహులు,గోవిందు, వీరేష్, తిమ్మప్ప, రాముడు, మల్లికార్జున్, శివ ,రమేష్,వెంకటేష్,మహేష్,మహేందర్, నరేష్,కృష్ణ,ఆంజనేయులు,మోహన్, భాస్కర్, భీమేష్ మరియు గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....

## వలిగొండలో మండల పరిధిలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సుడిగాలి పర్యటన.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 27** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల.

ప్రజా సమస్యలపై ఆరా, చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సాయంలి భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ఈరోజు తన సొంత ఊరైన వలిగొండలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పర్యటనలో భాగంగా పలువురు కుటుంబాలను పరామర్శించి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి ప్రాణమిత్రుడు రామచంద్రు ముదిరాజ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి, ఆ కుటుంబానికి రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సాయం అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "సొంత ఊరి ప్రజలంటే నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి నా వంతు సహాయం అందిస్తూనే ఉంటాను" అని తెలిపారు.

ఎమ్మెల్యే అందించిన ఆర్థిక సాయానికి రామచంద్రు ముదిరాజ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సమయంలో వెంటనే చేయూతనివ్వడం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని స్థానికులు అభినందించారు.ద

## మండల పరిధిలో అభివృద్ధి పనులను పరిశీలించి పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 27** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల.

ప్రజా సమస్యలపై ఆరా, చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సాయంలి భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ఈరోజు తన సొంత ఊరైన వలిగొండలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పర్యటనలో భాగంగా పలువురు కుటుంబాలను పరామర్శించి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి ప్రాణమిత్రుడు రామచంద్రు ముదిరాజ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి, ఆ కుటుంబానికి రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సాయం అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "సొంత ఊరి ప్రజలంటే నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి నా వంతు సహాయం అందిస్తూనే ఉంటాను" అని తెలిపారు.

ఎమ్మెల్యే అందించిన ఆర్థిక సాయానికి రామచంద్రు ముదిరాజ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సమయంలో వెంటనే చేయూతనివ్వడం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని స్థానికులు అభినందించారు.

# రైతు ఆశీర్వాద సభ స్టాల్స్ ను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఉప ముఖ్యమంత్రి స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి మీ విక్రమార్క గారి ఆదేశాల మేరకు చింతకాని మండల పరిధిలోని మత్కేపల్లి క్రాస్ రోడ్ – జగన్నాధపురం గ్రామంలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభ లో మూడు రోజులు పాటు రైతులకు వ్యవసాయ స్టాలను ఏర్పాటు చేశారు ఆ స్టాలను ప్రాంగణాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, చింతకాని మండలం మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మనం చిన్నప్ప, మండల ఎస్సీ సెల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి తడకమళ్ళ రమేష్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోర్లపాటి చిరంజీవి. తదితరులు పాల్గొన్నారు.



## తిర్లాపురం లో రైతులకు అవగాహన సదస్సు



రైతు అగ్రి షోలో పాల్గొనాలని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పిలుపు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలోని తిర్లాపురం గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఇూజూ) కార్తీక్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ, "రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, కొత్త సాంకేతికత, నాణ్యమైన విత్తనాలు, యాంత్రీకరణ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా సాగు ఖర్చు తగ్గి దిగుబడులు పెరుగుతాయి. ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వ్యవసాయంలో మరింత పురోగతి సాధించాలని" అన్నారు.

ఏఈఓ కార్తీక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా జూన్ 28, 29, 30 తేదీల్లో మత్కేపల్లి ఎక్స్‌రోడ్, జగన్నాధపురం, చింతకాని మండలం వద్ద నిర్వహిస్తున్న రైతు ఆశీర్వాద సభ -- రైతు అగ్రి షోలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రైతు అగ్రి షోలో 150 ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు వ్యవసాయ యాంత్రీకరణ, నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి, వ్యవసాయ యాప్‌ల వినియోగంపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రైతుల కోసం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో రైతులు తప్పక పాల్గొని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సెక్రెటరీ,గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చేగుంట మోడల్ పాఠశాలలో పదవ తరగతి కాలి సీట్లకు దరఖాస్తులు ప్రారంభం




**పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ వెల్లడి,**

**జూన్ 27 (సి కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రము లోని గల చేగుంట మోడల్ పాఠశాలలో 10వ తరగతి లో మిగిలిన సీట్ల భర్తీకై సోమవారం 29, మంగళవారం 30, రోజున ఆసక్తి గల విద్యార్థులు పాఠశాలలో మీ దరఖాస్తు లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని యోగించుకోవాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ తెలియజేశారు, దరఖాస్తు చేసుకున్న విద్యార్థలకు బుధవారం 1, రోజునా రాత పరీక్ష ద్వారా, వారి ఎన్నుకోవడం జరుగుతుంది అని అన్నారు,

అదే విధంగా ఇంటర్మీడియట్ లో చేరేందుకు ఆసక్తిగల విద్యార్థులు కూడా పైన తెలపిన రోజులలో దరఖాస్తు చేసుకోవాలని, పాఠశాలలో గ్రూప్ లో ఖాలల వివరాలు తెలియజేస్తూ,

ఎంపీసీ - 26, సిఇసి -1 , ఏసిఇ - 27, సీట్లు మిగిలి ఉన్నాయని వారు తెలియజేశారు,

## సీఎం బహిరంగ సభను అడ్డుకుంటాం.. లంబాడి హక్కుల పోరాట సమితి

**ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్**



**సూర్యాపేట జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 28వ తారీఖున నల్గొండ జిల్లా కేంద్రంలో ఎన్జీ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభను లంబాడి హక్కుల పోరాట సమితి ఉగిరిజన ఐక్య సంఘాల తరపున అడ్డుకుంటామనేసి ూనూూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శక్రూ నాయక్ గారు తెలిపారు..ఈనెల 28వ తారీకు నాడు ముఖ్యమంత్రి బహిరంగ సభ నల్గొండ జిల్లా కేంద్రంలో ఎన్జీ కళాశాలలో నిర్వహిస్తున్న దృశ్య ఈ బహిరంగ సభను పార్టీలకతీతంగా సంఘాలకు అతీతంగా లంబాడి సోదరి సోదరులందరూ అడ్డుకోవాలని పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ గుర్తు చేస్తూ..ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అలాగే ప్రభుత్వం బడ్జెట్ లో కేటాయించిన ప్రతి రూపాయి గిరిజనుల కోసమే ఖర్చు చేయాలని సి దారి మళ్లించిన నిధులను వెనక్కి తీసుకురావాలని అలాగే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గా లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలేదా ఎమ్మెల్సీలకు కేటాయించాలని... ట్రైబల్ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలని అలాగే ప్రభుత్వం గిరిజనులకు అండగా ఉండాలని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు... అలాగే ట్రైబల్ డిపార్ట్మెంట్ చీఫ్ సెక్రటరీ గా అండ్ కమిషనర్ గా ట్రైబల్ ఉన్నత అధికారులచే అధికారులు గా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం గిరిజనులకు మోసం చేస్తున్నది ఏ ఒక్కా హామీలను అమలు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను లంబాడి సామాజిక వర్గానికి చెందిన అన్ని రకాల సంఘాలు మరియు ఆయా పార్టీల లంబాడినేతలు బారీ ఎత్తున పాల్గొని విజయ వంతంగా సభను ఆదుకోవాలి అని గిరిజనులకు పిలుపు ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డికి భజన చేస్తున్నట్టుగా గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నేతలు మిమ్ములను లంబాడి సామాజిక వర్గం గమనిస్తుంది అనేది మరచిపోవద్దు మిమ్ములను ఎన్నుకుంది ప్రభుత్వంలో కోట్లాడి గిరిజనులకు రావలసిన బడ్జెట్ను పూర్తిస్థాయిలో తీసుకోవచి అభివృద్ధి చేస్తారని ఓట్లు వేసి గెలిపించారు మీరు చేస్తున్నది భజన చేస్తున్నారు సీఎంరేవంత్ రెడ్డికి కనువిప్పు కలిగేలా గిరిజనుల ఆదివాసి కాంగ్రెస్ నేతలు మీ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే స్పష్టంగా చెప్పారు కదా మిమ్ములను అభివృద్ధి చేస్తామని ఏది సబ్సిడీలు... 12హామీలు ఏడ వరకు అమలు అవుతాయని....మిమ్ములను లంబాడి హక్కుల పోరాట సమితి ప్రశ్నిస్తుంది... మీలో మార్పు వస్తుంది అని వేచి చూశాము... కానీ మీలో మార్పు రావడం లేదు ఇక మిమ్ములను మార్చే రోజులు దగ్గర పడ్డాయి అనే విషయాన్ని గుర్తు చేస్తూ..... ఇప్పటికీ మీ సీఎంగారికి చెప్పి మిమ్ములను మీరు మరల ఓట్లు వేసే లా తగు చర్యలు జాగర్తలు తీసుకోవాలి అని గుర్తు చేస్తున్నాము గిరిజన సంఘాల నాయకులకు ఆయా పార్టీల లంబాడి నాయకులు మేల్కొవాలి మన జాతిని మేల్కొల్పుతూ అభివృద్ధి చేసుకుందాం మన జాతిని ముందుకు నడిపిద్దాం..... సీఎం రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో బహిరంగ సభను అడ్డుకుందాం.... జై లంబాడ జై జై మేరమ్మ జై సేవలాల్ జై బంజారా జై జై గిరిజన చలో నల్గొండ అడ్డుకో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ... రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ సక్రు నాయక్ పత్రిక ప్రకటన విడుదల చేశారు

## పల్స్ పోలియోను విజయవంతం చేయండి

**సర్పంచ్ మేక పోతుల వెంకటమ్మ చంద్రయ్య**



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** గరిడేపల్లి మండల కేంద్రంలో ఉన్న గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పుట్టిన పిల్లలనుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు పల్స్ పోలియో కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య అన్నారునిండు జీవితానికి రెండు చుక్కలు పల్స్ పోలియో రేపు అనగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం పుట్టిన పిల్లల నుంచి ఐదు (0బి5) సంవత్సరాల వయస్సు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు మరియు గరిడేపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## అతివేగం ప్రమాదకరం, లారీ ఢీ కొట్టడంతో మహిళా మృతి,




**జూన్ 27 (సి కే న్యూస్) చేగుంట** :చేగుంట గ్రామానికి చెందిన, కర్నే మంజుల భర్త లచ్చయ్య, వయస్సు:30 సం, వృత్తి కూలీ శనివారం మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో చేగుంట గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్ళుటకు ఎన్ హెచ్ 44 రోడ్డు దాటుతుండగా అదే సమయంలో అతివేగంగా హైదరాబాద్ నుండి నిజామాబాద్ వైపు వెళ్తున్న కంటైనర్ లారీ, మంజుల ను ఢీ కొట్టడంతో మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది, ఇట్టి విషయంలో మృతురాలి భర్త కర్నే లచ్చయ్య, ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించనున్నారు,

## దస్మా కార్యక్రమంలో పాల్గొన్న అంబటి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** గాంధీనగర్ కాలనీ ఇటీవల మరణించిన (నాగులవంచ రైల్వే కాలనీ ూజు నాగులమీరా మామ) షేక్ హుస్సేన్ దస్మా కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు పాల్గొని ఫోటో కి పుష్పాంజలి తో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జోనల్ ఇంచార్జ్ ఇనుకుళ్ళ నాగ సూరారెడ్డి, గాంధీనగర్ ఉప సర్పంచ్ వంగూరి రమేష్, కాంగ్రెస్ నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు , ఆలస్యం బసవయ్య, సిలివేరు సైదులు, జజూఇ నాయకులు బైరబోయిన హన్మంతరావు, జర్నలిస్టు నన్నక అప్పారావు లతో పాటు హుసేన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్కులు పెన్నులను అందజేసిన గణం శివశంకర్

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బాసటగా 6వ వార్డు సభ్యులు శివ శంకర్



సి కె న్యూస్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులను ప్రధానం చేసిన గ్రామపంచాయతీ 6వ వార్డు సభ్యులు గణం శివశంకర్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను చదువుకున్న బడిలో ఒక ప్రజా ప్రతినిధిగా పిల్లలకు తనకు తోచిన సహాయం చేయాలని నిర్ణయించుకున్నానని దానిలో భాగంగానే విద్యార్థులకు ఉపయోగపడే పెన్నులు నోటు బుక్స్ లను అందజేయడం జరిగిందని తెలిపారు. పిల్లలు మంచిగా చదువుకొని పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య, ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ, పంచాయతీ కార్యదర్శి గంగారాం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంశీ కృష్ణ, ఉపాధ్యాయురాలు జ్యోతి, బిఎల్ఎ వసంత ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలగోని మల్లేష్, రెండవ వార్డు సభ్యులు బాలగోని మల్లేష్, రైతు సంఘం మండల కార్యదర్శి కొమ్ము మల్లేశం, గూడూరు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన రామాలయం పెద్దమ్మ తల్లి మైసమ్మ తల్లి భూమి పూజ కార్యక్రమం

గ్రామ పెద్దలుకడియం వెంకట్ రెడ్డి ఉద్దోజు సూర్యనారాయణ చారి



గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు మండల పరిధిలో ఉన్న కొత్తగూడెం గ్రామంలో శనివారం ఉదయం మన గ్రామంలో
నూతనంగా నిర్మించనున్న దేవాలయాలకు శంకుస్థాపన మహోత్సవం
ఘనంగా జరిగింది
శంకుస్థాపన చేసిన దేవాలయాలు:
శ్రీ రామాలయంశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంశ్రీ సత్యమ్మ తల్లి ఆలయం శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయంశ్రీ పెద్దమ్మతల్లి ఆలయం
పూజా కార్యక్రమం కితవారిగూడెం శివాలయం అయ్యగారు
శ్రీరామయ్య శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో జరిగింది.ఈ పుణ్య కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# కన్యక పరమేశ్వరి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేసిన

మాజీ పిఎసిఎస్ చైర్మన్ రఘు రాములు





జూన్ 27 (సి కే న్యూస్) చేగుంట :చేగుంట పట్టణ కేంద్రంలో ఆదివారం 28/06 నుండి మంగళవారం 30/06 వరకు చేగుంట శ్రీ కన్యకాప రమేశ్వరి దేవాలయ 21 వ బ్రహ్మోత్సవ కార్యక్రమనికి, మన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి, చేగుంట మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు కు ఆహ్వాన పత్రిక ను అందించిన ఆర్యవైశ్య జనరల్ సెక్రటరీ అయిత రఘురాము లు ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, సోలిపేట ప్రసాద్ పాల్గొన్నారు

# తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



సి.కె న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా గిరిజన తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం విశేష ప్రాధాన్యం ఇస్తోందని, గత రెండున్నర సంవత్సరాల్లో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని తండాల అభివృద్ధికి రూ.45 కోట్ల విలువైన పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. అలాగే ప్రతి తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రకటించారు.

ఎస్టీ రిజర్వేషన్లకు 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఆశీర్వాద స్వర్ణోత్సవ బస్సు యాత్ర శనివారం కొల్లాపూర్ నుంచి వనపర్తికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 8 వేల మంది కార్యకర్తలు, ప్రజలు భారీ ర్యాలీగా పాల్గొని బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు.

మెట్టుపల్లి నుంచి మోటార్‌సైకిల్ ర్యాలీగా బయలుదేరిన నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం ఇందిరాగాంధీ పార్కులో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాజీవ్ చౌరస్తాలో జరిగిన సభలో ఎమ్మెల్యేలు మురళి నాయక్, రామచంద్ర నాయక్, బాలు నాయక్, రాందాస్ నాయక్, ఎంపీ బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, రాములు నాయక్ తదితరులు ప్రసంగించారు.

వక్తలు మాట్లాడుతూ, గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక సేవలు అందించిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలను గిరిజనులకు అందిస్తోందని పేర్కొన్నారు.

గతంలో తండాలకు రోడ్డు సౌకర్యాలు కూడా సరిగా లేకపోయేవని, ప్రస్తుతం ప్రతి తండాకు మెరుగైన రహదారులు, అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. గిరిజనుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, గిరిజన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గిరిజన మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉజ్వల పుస్తకాన్ని అందజేసిన బీసీ వెల్ఫేర్ అసోసియేషన్...




జూన్ (27) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి హనుమంతరావు, జిల్లా డి.ఎస్.పి ఎస్పైను మర్యాదపూర్వకంగా కలిసి “ఉజ్వల” పుస్తకాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ, సమాజంలో అవగాహన పెంపొందించేందుకు, యువతకు స్ఫూర్తినిచ్చే అంశాలతో రూపొందించిన ఉజ్వల పుస్తకం ప్రతి ఒక్కరికీ ఉపయోగపడుతుందని తెలిపారు.

పుస్తకాన్ని స్వీకరించిన డీసీపీ ఎస్పై హనుమంతరావుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని అభినందించారు.

ఈ కార్యక్రమంలో పలువురు బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు,బీరదర్ పవన్, భాగ్య,శ్రీకాంత్, శశికాంత్, సాయి కుమార్ సభ్యులు పాల్గొన్నారు.

# అనంత అరణ్యం కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమం







పరవాడ, సి కె న్యూస్ కూటమి ప్రభుత్వం చేపట్టిన అనంత అరణ్యం కార్యక్రమంలోభాగంగా
తాణాం గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాల ఆవరణములో, నెట్ జీరో హెల్త్ క్యాంపస్ ప్లాంటేషన్ ప్రోగ్రాంలో మొక్కలు నాటడం జరిగినది. శనివారం ఈ కార్యక్రమంలో మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని కాపాడడంతో పాటు కళాశాలలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి ఉపయోగపడుతుందని, అలాగే పొల్యూషన్ కూడా తగ్గించవచ్చని దానివలన ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని ముఖ్య అతిథిగా పాల్గొన్న మండలం మాజీ జెడ్పిటిసి సభ్యులు పయిల్ జగన్నాధ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కన్నూరు దేవి, ఎంపీటీసీ సభ్యురాలు రొంగలి సునీత, స్కూల్ కమిటీ చైర్మన్ రొంగలి నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ రమా మోహిని, జిల్లా టిఎన్టియుసి అధ్యక్షులు రొంగలి గోపాలకృష్ణ, పరవాడ మండలం డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జునరావు, సుభాష్, ఎన్ ఆర్ జి ఎస్ అధికారులు, కళాశాల సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# ఆటో ప్రయాణికులనే లక్ష్యంగా చేసుకున్న కిలాడీ లేడీ దొంగ అరెస్ట్

తనాలకు పాల్పడుతున్న మహిళా నిందితురాలి అరెస్ట్ -- రెండున్నర తులాల బంగారు సూత్రాలతో కూడిన పుస్తెలత్రాడు, రూ.14,000 నగదు రికవరీ

అనకాపల్లి సి కె న్యూస్ : అనకాపల్లి పట్టణంలో ఆటోల్లో ప్రయాణించే మహిళలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఒక అంతర్జిల్లా మహిళా దొంగను అనకాపల్లి టౌన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. నిందితురాలి నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను అనకాపల్లి టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు పోలీసులు వెల్లడించారు.

అనుమానాస్పదంగా తిరుగుతూ దొరికిన నిందితురాలు.

అనకాపల్లి పట్టణం, శంకరం రైల్వే బ్రిడ్జి సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో సబ్బవరం నుండి అనకాపల్లికి ఆటోలో వస్తున్న ఓ మహిళ పోలీసులను చూసి కంగారుపడి, ఆటో దిగి నడుచుకుంటూ వెళ్లేందుకు ప్రయత్నించింది. అనుమానం వచ్చిన పోలీసులు ఆమెను అదుపు లోకి తీసుకుని విచారించగా, పలు దొంగతనాల ఉదంతాలు వెలుగు లోకి వచ్చాయి. నిందితురాలి వివరాలు గంట మీనా, భర్త: ఏలేసు, వయస్సు: 32 సంవత్సరాలు, నివాసం: 202 కాలనీ, కొత్తవలస గ్రామం, విజయనగరం జిల్లా.

నిందితురాలు అంగీకరించిన నేరాలు.

?పోలీసుల విచారణలో నిందితురాలు అనకాపల్లి పట్టణంలో జరిగిన రెండు ప్రధాన దొంగతనాలలో తన ప్రమేయం ఉన్నట్లు అంగీకరించింది. భీమునిగుమ్మం ప్రాంతంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళల్లో ఒకరి సంచిని బ్లేడ్‌తో కోసి, అందులో ఉన్న రూ.20,000/- నగదును దొంగిలించింది. రైల్వే స్టేషన్ అండర్ బ్రిడ్జి వద్ద ఆటో ఎక్కిన వృద్ధురాలిని అనుసరిస్తూ, గాంధీనగర్ మోర్ షాపు సమీపంలో ఆమె మెడలో ఉన్న సుమారు రెండున్నర తులాల బంగారు సూత్రాల తాడును అపహరించింది. నిందితురాలి నుంచి పోలీసులు సుమారు రెండున్నర తులాల బంగారు సూత్రాలతో కూడిన పుస్తెల తాడు, రూ.14,000/- నగదు సొత్తును పోలీసులు రికవరీ చేశారు.

?అనకాపల్లి టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో, ఈ అరెస్టు, సొత్తు రికవరీని సమర్థవంతంగా పూర్తి చేసిన టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ అల్లు వెంకటేశ్వర రావు, పోలీస్ సిబ్బంది సంతోష్ కుమార్, మహిళా పోలీస్ సిబ్బంది ఉమ, గిరిజలను ఉన్నతాధికారులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రజల అప్రమత్తతే నేరాల నివారణకు ఉత్తమ రక్షణ అని ప్రజలకు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముఖ్య విజ్ఞప్తి చేశారు. ?పట్టణంలో బస్సులు, ఆటోలలో ప్రయాణించే ప్రయాణికులు (ముఖ్యంగా మహిళలు) తమ బంగారు ఆభరణాలు, నగదు, విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్, నాలుగు రోడ్ల జంక్షన్,

?చోడవరం బస్ స్టాప్, పెరుగు బజార్ జంక్షన్, ?బాలకృష్ణ బస్ స్టాప్, ?రైల్వే స్టేషన్ పరిసర రద్దీ ప్రాంతాల్లో మరింత జాగ్రత్తగా ఉండండాలి అని సూచన చేశారు.

?బస్సులు లేదా ఆటోలు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు మీ హ్యాండ్ బ్యాగులు, నగదు, సెల్‌ఫోన్లను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోండి. మీ చుట్టుపక్కల అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తుల పట్ల నిఘా ఉంచండి. ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తించినా లేదా దొంగతనం జరిగినట్లు గమనించినా వెంటనే సమీపంలోని పోలీస్ సిబ్బందికి గానీ, లేదా అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాల్సిందిగా కోరడమైనది.

## సంపాదకీయం

# సంక్లిష్ట ద్రవ్యోల్బణం!

భారతదేశంలో మే నెలలో చిల్లర ద్రవ్యోల్బణం 3.93 శాతానికి చేరుకుంది. ప్రస్తుత వినియోగదారు ధర సూచిక శ్రేణిలో ఇది గరిష్ఠ స్థాయి; పాత శ్రేణితో పోల్చినా, ఇది సుమారు పదిహేను నెలల ఉచ్ఛస్థాయి. ఆహార ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 4.20 శాతంగా ఉండగా, మేలో అది 4.78 శాతానికి వేగంగా పెరిగింది. రవాణా రంగంలో ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో స్వల్పంగా తగ్గినప్పటికీ, మేలో 1.75 శాతానికి పుంజుకుంది; అందులోని సరుకు రవాణా సేవల విభాగం 7.63 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఇది ఆందోళనకరమైన సంకేతం. మే మధ్యభాగం నుండి నాలుగు దశలుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంవల్ల ఈ పెరుగుదల సంభవించింది. అంతటితో ఆగకుండా, వాణిజ్య ఎల్పీజీ ధర 19 కిలోల సిలిండర్‌కు సుమారు రూ.1,300 పెరిగింది. ఫిబ్రవరి నుంచి చూస్తే ఇది 75 శాతానికి పైగా పెరుగుదల. ఈ భారం హోటళ్ళు, రెస్టారెంట్లు, వసతి సేవలరంగంలో స్పష్టంగా ప్రతిఫలించింది. ఆ విభాగంలో ద్రవ్యోల్బణం 5.75 శాతానికి చేరింది. వ్యక్తిగత సంరక్షణ మరియు ఇతర వస్తుసేవల విభాగంలో ద్రవ్యోల్బణం 18.46 శాతమనే అసాధారణ స్థాయికి పెరిగింది. బంగారం, వెండివంటి విలువైన లోహాల ధరలు ఆకాశాన్నంటడం ఇందుకు ప్రధాన కారణం. గృహ ఎల్పీజీ ధర ఈనెల ప్రారంభంలో మళ్లీ రూ.29 పెంచారు. ఈ సర్దుబాటు జూన్ వినియోగదారు ఆహార ధరల సూచికలో పూర్తిగా కనిపిస్తుంది. హోల్‌సేల్ ధర సూచిక సంఖ్యలు మరియు దేశపు తొలి ఉత్పత్తిదారు ధర సూచిక సమీప భవిష్యత్తులో వెలువడనున్నాయి. ఉత్పత్తిదారులు, సగటు వ్యాపారులు ఈ ధరల భారాన్ని ఎంతమేరకు గ్రాహకుడిపైకి నెట్టారో, ఇంకా ఎంతమేరకు తాము మోస్తున్నారో అవి వెల్లడిస్తాయి. ఈ నేపథ్యంలో, ద్రవ్యోల్బణం ఇంకా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) నిర్దేశించిన 4 శాతం లక్ష్యానికి తక్కువగానే ఉన్నప్పటికీ (2-6 శాతం సహన పరిధిలో), ఆర్బీఐ తన సాంప్రదాయ అనుకూల వైఖరిని విడువలేదు. ముందుముందు ధరల ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్న అప్రమత్తత అందుకు కారణం.

ద్రవ్యోల్బణం తీరుతెన్నులను కేవలం దేశీయ కోణం నుండి మాత్రమే చూస్తే పరిస్థితి అర్థం కాదు. అంతర్జాతీయ శక్తి రాజకీయాలను సమాంతరంగా అర్థం చేసుకోవాలి. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త సైనిక చర్యలతో ఇరాన్‌కు ఘర్షణ తీవ్రమైనప్పటి నుండి భారత రూపాయి ఆసియాలో అత్యంత తక్కువ పనితీరు చూపిన కరెన్సీగా నిలిచింది. మే నెలలో 97 రూపాయలకు చేరుకున్న డాలర్ మారకపు విలువ ఇప్పుడు 95-96 స్థాయికి దిగివచ్చింది. ఇందుకు ఆర్బీఐ విదేశీ మారక మార్కెట్లో డాలర్లను విక్రయించడం ద్వారా జోక్యం చేసుకోవడం తోడైంది. అయినప్పటికీ, హర్మూజ్ జలసంధి గుండా నిరంతరాయంగా సాగుతున్న చమురు రవాణా భారత్‌కు తాత్కాలిక ఊరటనిచ్చింది. ఇరాన్ ఈ జలమార్గంపై సుంకాలు లేదా ఆంక్షలు విధిస్తుందని జారీ అయిన హెచ్చరికలు ఇంకా పూర్తిగా చెదరిపోలేదు. అలా జరిగితే, భారత్‌వంటి శక్తి దిగుమతిదారు దేశాలు తీవ్రంగా ఇబ్బంది పడతాయి. ముడి చమురు ధరలు తగ్గినా తక్షణం ప్రభావం ఉండదు. చమురు మార్కెటింగ్ కంపెనీలు మే నెల ధర పెంపుల ద్వారా నష్టాలు తొలగించుకున్న తర్వాతే తిరిగి ధరలు తగ్గిస్తాయి. ఎల్పీజీ ధరలు కూడా స్థిరంగా మిగులుతాయని మార్కెట్ సంకేతాలు చెబుతున్నాయి. ఈ మొత్తం సందర్భంలో ఒక్క సానుకూలాంశమేమిటంటే.. ఆహారం మరియు ఇంధనాన్ని మినహాయించిన మూలాంశ ద్రవ్యోల్బణం (కోర్ ఇన్‌ఫ్లేషన్) 3.8-3.9 శాతం వద్ద పరిమితంగా ఉంది. గత కొన్ని నెలలతో పోలిస్తే ఇది దాదాపు మారలేదు. ఇది తయారీ రంగంలో ధరల ఒత్తిడి ఇంకా అదుపులో ఉందని సూచిస్తుంది. అంతర్జాతీయంగా అమెరికా-ఇరాన్ మధ్య దౌత్యకుశలత కొంత ముందడుగు వేయడం మరియు జలసంధి మూత పడకపోవడం చమురు ధరలకు కొంత స్థిరత్వాన్నిచ్చాయి. అయినప్పటికీ, భూరాజకీయ అనిశ్చితి తొలగిపోలేదు. ఈ పరిస్థితి వెంటనే మారవచ్చు, మరో అనుకోని పరిణామం చోటు చేసుకోవచ్చు. అంతర్గతంగా, బంగారం, వెండి ధరల పెరుగుదల, ఎల్పీజీ మరియు ఇంధన ధరల ప్రభావం ఆహారేతర సేవారంగంలో చొచ్చుకుపోవడం.. ఈ రెండు కారకాలు ద్రవ్యోల్బణ తీరును సంక్లిష్టం చేస్తున్నాయి. పట్టణ ప్రాంత గృహస్థులు రెస్టారెంట్ భోజన ఖర్చు, ప్రయాణ ఖర్చు, వ్యక్తిగత సంరక్షణ ఖర్చులు మూడూ ఒకేసారి పెరగడంతో సరాసరి ఖర్చు భారం మరింత పెరుగుతోంది.

ఆర్బీఐ తన సాంప్రదాయ అనుకూల వైఖరిని నిలబెట్టుకోవడం, వడ్డీ రేట్లను తగ్గించే దిశలో ఇప్పుడే అడుగు వేయకపోవడం.. ఈ నిర్ణయం ముందుచూపుతో తీసుకున్నదే. ద్రవ్యోల్బణం ఇప్పటికి 4 శాతం లక్ష్యాన్ని మించకపోయినా, ముందు నెలలలో పెరగవచ్చునన్న ఆందోళన కారణంగా ఉదారీకరణ ఆలోచన వాయిదా పడింది. చమురు ధరలు, ఎల్పీజీ ధరలు, రవాణా ఖర్చులు.. ఈ మూడూ ద్రవ్యోల్బణంపై గ్రేటర్ ట్రాన్స్‌మిషన్ ఎఫెక్ట్ చూపుతున్న తరుణంలో, కేంద్ర ప్రభుత్వం కూడా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన సందర్భమిది. పన్ను సర్దుబాటు ద్వారా ఇంధన ధరల ఒత్తిడిని అదుపు చేయగలిగే అవకాశం ఉన్నప్పటికీ, ఆర్థిక క్రమశిక్షణ కోసం విత్త లోటు పరిమితులు దానిని కష్టతరం చేస్తున్నాయి. కేంద్రానికి ఒక్క ఓదార్పు ఏమిటంటే.. మూలాంశ ద్రవ్యోల్బణం నిలకడగా ఉండడం. ఇది తయారీ మరియు సేవారంగాలలో వేతన-ధర చక్రం ఇంకా ప్రారంభం కాలేదని చెప్పే సంకేతం. అయినప్పటికీ, శాంతి చర్చలు ఫలించినా, హర్మూజ్‌పై ఉద్రిక్తత తగ్గినా, ద్రవ్యోల్బణం వేగంగా తగ్గే అవకాశం నేరుగా లేదు. చమురు మార్కెటింగ్ సంస్థలు ధరలు తగ్గించడానికి తొందరపడవు. ఎల్పీజీ ధరలు అంత సులభంగా వెనక్కి రావు. ఇరాన్ జలసంధి ద్వారా రవాణాపై ఆంక్షలు లేదా సుంకాలు విధించే అవకాశం పూర్తిగా తోసిపుచ్చలేము. కాబట్టి, ఈ పరిస్థితిలో ప్రభుత్వం, ఆర్బీఐ రెండూ 'వేచి చూడు' వైఖరిలోనే ఉండాల్సి వస్తోంది. సంపూర్ణ శాంతి వెలిసినా ధరలపై వెంటనే అనుకూల ప్రభావం కనిపించకపోవచ్చు. ఇదిప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ ముందున్న కఠిన వాస్తవం. గ్రాహకుడికి ఉపశమనం అందించాలంటే, అంతర్జాతీయ పరిస్థితిపై ఆధారపడటం కాదు, దేశీయ సరఫరా వ్యవస్థ బలోపేతం, ఇంధన రంగ సంస్కరణలు, ప్రత్యేకంగా వంట గ్యాస్ ధరల నిర్వహణలో దీర్ఘకాలిక విధాన స్పష్టత అవసరం!



# ఇంకా వణుకుతున్న వెనెజువెలా..!

జంట భూకంపాలతో వణికిన వెనెజువెలాలో మరోసారి భూమి కంపించింది. ఇంకా కంపిస్తూనే ఉంది. మూడోసారి వచ్చిన భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4.9గా నమోదైంది. ఆ దేశ కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం ఈ ప్రకంపనలు వచ్చాయి. రాజధాని నగరం కారకస్, మరాకే సమీపంలో ఈ ప్రభావం కనిపించడంతో ప్రజలు వణికిపోయారు. మరోవైపు, ఇటీవల సంభవించిన భారీ భూకంపాల కారణంగా ఆ దేశానికి రూ.63వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా బుధవారం సాయంత్రం 7.2, 7.5 తీవ్రతతో క్షణాల వ్యవధిలో రెండు భూకంపాలు రావడంతో వేలాదిమంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. వందల భవనాలు కూలిపోవడంతో సహాయకచర్యలు క్లిష్టంగా మారాయి. రెస్క్యూ సిబ్బంది సంఖ్య పరిమితంగా ఉండటంతో.. ఆత్మీయులను కోల్పోయిన వారంతా చేతులతోనే శిథిలాలను తొలగిస్తున్నారు. ప్రాణాలతో రక్షించడానికి తొలి 48నుంచి 72 గంటలు కీలకం కావడంతో ఎలాగైనా తమవారిని కాపాడుకోవాలని వారు చేస్తోన్న ప్రయత్నాలతో భూకంప ప్రభావిత ప్రాంతాల్లో ఉద్విగ్న వాతావరణం కనిపిస్తోంది. లా గువేరా రాష్ట్రం జంట భూకంపాలతో తీవ్రంగా ప్రభావితమైంది. రెస్క్యూ సిబ్బంది ఈ రాష్ట్రంలో పలు ప్రాంతాలకు చేరుకోవడంలో ఆలస్యమవుతుండటంతో బాధితుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఎనిమిది అంతస్తుల భవనం కూలడంతో తన ఐదేళ్ల కుమారుడు, మరికొంతమంది బంధువులు చిక్కుకుపోయారని జెన్నిఫర్ అనే మహిళ వాపోయారు. ప్రభుత్వ సహాయం ఆలస్యమవుతుండటంతో స్థానికులే చాలామందిని రక్షించారని, అయితే భారీ కాంక్రీటు స్లాబులు ఎత్తడానికి క్రేన్లు, భారీ యంత్రాల అవసరం ఉందన్నారు.

**దేశ చరిత్రలోనే అత్యంత ఘోరమైన విపత్తు..**

ఈ ప్రకృతి విపత్తుతో వెనెజువెలాకు ప్రత్యక్షంగా 6.7 బిలియన్ డాలర్ల (రూ.63వేల కోట్ల) మేర నష్టం వాటిల్లిందని ఐరాస అంచనా వేసింది. పరోక్ష ప్రభావాన్నీ లెక్కిస్తే ఇంకా ఎక్కువే ఉండొచ్చని అభిప్రాయపడింది. దీంతో ఆ దేశంలో సంభవించిన అత్యంత ఘోరమైన విపత్తుల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పటికే రాజకీయ అస్థిరత, ఆర్థిక సమస్యల కారణంగా వ్యవస్థలు బలహీనపడ్డాయి. ఇప్పుడు విపత్తు కారణంగా పెద్ద సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులైనప్పటికీ.. వారికి ఆశ్రయం కల్పించలేని పరిస్థితి నెలకొంది. భూకంపాల తీవ్రతవల్ల ఇళ్లలోకి వెళ్లలేనివారు కార్లలోని నిద్రపోతున్నారు. పార్కుల్లో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. దాదాపు మూడుకోట్ల జనాభా కలిగిన ఆ దేశంలో సగంమందిపైగా పేదరికంలోనే మగ్గిపోతున్నారు. భూకంపాలు రాకముందే 80 లక్షలమంది మానవతా సహాయం అవసరమైన పరిస్థితులున్నాయని గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

**కూతురిని రక్షిస్తూ..**

తన కుమార్తెను రక్షిస్తూ వెనెజ్వెలా ఫుట్‌బాలర్ హెక్టర్ బెల్లో భార్య చనిపోయినట్టు ఆయన సోషల్ మీడియా, స్థానిక వార్తల ద్వారా తెలిసింది. భూకంపాల సమయంలో తమ చిన్నారిని తన ప్రియాతిప్రియమైన భార్య ఆండ్రియా కాపాడారని బెల్లో ఇన్‌స్టాలో రాశారని వెనెజ్వెలా వార్తా సంస్థలు తెలిపాయి. "నువ్వు తనను రక్షించిన కథను ఆమెకు చెపుతాను. మన కుమార్తె కోసం నువ్వు నీ జీవితాన్ని ఎలా పణంగా పెట్టావో, ఆమెను ఎన్నడూ వదిలిపెట్టని, చివరకు నీ చివరి శ్వాస తీసుకుంటున్న సమయంలో కూడా బిడ్డను వదలని ధైర్యవంతురాలివని చెబుతాను" అని బెల్లో తన పోస్టులో రాశారు.

# ఆసియాలో జపాన్ భూకంపం!




రెండో ప్రపంచ యుద్ధంలో అణుబాంబుల దెబ్బకు మోకరిల్లిన జపాన్, శాంతి రాజ్యాంగాన్ని రాసుకుని దశాబ్దాల పాటు నిరాయుధంగా నడిచింది. కానీ నేడు అదే జపాన్, మళ్లీ పదునైన కత్తిని చేతపట్టుకుంటోంది. సొంత సీఐఏ నిర్మించుకుంటోంది. హైపర్‌సోనిక్ క్షిపణులు తయారు చేసుకుంటోంది. ఆరోతరం యుద్ధ విమానాలు రూపొందిస్తోంది. ఆసియాలో కొత్త భూకంపం మొదలైంది. అది జపాన్ మేల్కొలుపు!

1945లో రెండో ప్రపంచ యుద్ధంలో పరాజయం తర్వాత, అమెరికా ఆధ్వర్యంలో జరిగిన సంస్కరణలు జపాన్ రాజ్యాంగంలో ఒక విప్లవాత్మక అధ్యాయం రాశాయి. ఆర్టికల్ 9.. యుద్ధాన్ని చట్టవిరుద్ధంగా ప్రకటించిన ఆ నిబంధన ప్రకారం, జపాన్ ఎటువంటి సైనిక దళాలను నిర్వహించకూడదు. దాడి చేసే విధానాలు అనుసరించకూడదు. ఇది ఒక ఓడిపోయిన దేశంపై విజేతలు విధించిన నిబంధన. అయితే శీతల యుద్ధ కాలం నుండి, ముఖ్యంగా 1990ల తర్వాత, జపాన్ ఆ రాజ్యాంగాన్ని క్రమంగా సరళంగా అర్థం చేసుకోవడం మొదలుపెట్టింది. "సమిష్టి ఆత్మరక్షణ" అనే భావన ద్వారా, దాడికి గురైన మిత్ర దేశాలకు సైనిక సహాయం చేయవచ్చని నిర్వచించుకుంది. జపాన్ సెల్ఫ్-డిఫెన్స్ ఫోర్సెస్ (జేఎస్‌డీఎఫ్) క్రమంగా శక్తిమంతంగా తయారై, అంతర్జాతీయ సైనిక విన్యాసాల్లో పాల్గొనడం ప్రారంభించింది.

షింజో అబే ప్రధానమంత్రిత్వంలో జపాన్ వ్యూహాత్మక దృక్పథం మరింత మారిపోయింది. చైనా సముద్ర విస్తరణ, దూకుడు వైఖరి జపాన్‌లో తీవ్రమైన ఆందోళన రేపాయి. అమెరికా, భారత్, ఆస్ట్రేలియాతో కలిసి క్వాడ్ కూటమి ఆలోచనను ముందుకు తెచ్చింది జపానే. అంతే కాదు, దూర శ్రేణి క్షిపణులు సమకూర్చుకోవడం, నౌకాదళ వేదికలను విమాన వాహక నౌకలుగా మార్చడంవంటి నిర్ణయాలతో జపాన్ శాంతివాద చట్రంనుండి బయటకు అడుగు వేసింది. జాతీయవాద నేతలు "కాలం చెల్లిన శాంతివాద వ్యాఖ్యానాలు మనను బలహీనపరుస్తున్నాయి" అని వాదించారు.

**తాకైచి యుగం: జపాన్ సీఐఏ పుట్టింది**

నేడు జపాన్ ప్రధానమంత్రి సానే తాకైచి, అబే రాజకీయ వారసురాలిగా, ఆయన జాతీయవాద భావజాలాన్ని మరింత బలంగా ముందుకు తీసుకువెళుతున్నారు. చైనా ఇప్పటికే ఆమె భద్రతా వ్యాఖ్యలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇటీవల తాకైచి ప్రభుత్వం ఆమోదించిన బిల్లు జపాన్ నిఘా నిర్మాణంలో 70యేళ్ల తర్వాత అత్యంత మహత్తరమైన సంస్కరణగా చరిత్రకెక్కింది. "నేషనల్ ఇంటెలిజెన్స్ కౌన్సిల్" మరియు "నేషనల్ ఇంటెలిజెన్స్ బ్యూరో" పేర్లతో కేంద్రీకృత, నిలువుగా సమన్వయమైన నిఘా వ్యవస్థ నిర్మించబడుతోంది. దీన్నే జపాన్ సొంత సీఐఏగా వర్ణిస్తున్నారు నిపుణులు. ఈ బిల్లుపై 39.1 శాతం ప్రజలు మద్దతిచ్చారు. 41.9 శాతం తటస్థంగా ఉన్నారు. కేవలం 19 శాతం వ్యతిరేకించారు. ప్రజాభిప్రాయం స్పష్టంగా చెబుతోంది -జపాన్ ప్రజలు ఇకపై రాజ్యాంగ సంకెళ్లకు అంతగా కట్టుబడి లేరని.

**చైనా ఆందోళన, గ్లోబల్ టైమ్స్ హెచ్చరిక**

చైనా అనధికారిక వక్త గ్లోబల్ టైమ్స్ పత్రిక ఈ పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నిఘా బిల్లు జపాన్ నిఘా విధులను కేవలం దేశీయ భద్రత నుంచి విదేశీ సైనిక నిఘాకు మళ్ళిస్తోందని, విదేశాల్లో గూఢచర్యం, చొరబాటు కార్యకలాపాలను అనుమతిస్తోందని గ్లోబల్ టైమ్స్ ఆందోళన వ్యక్తం చేసింది. నిజంగానే బీజింగ్ వ్యూహకర్తలకు ఇది నిద్రపట్టని సమస్య. జపాన్ యొక్క నైఋతి దీవులు తైవాన్‌కు భౌగోళికంగా సమీపంగా ఉన్నాయి. తైవాన్‌పై చైనా ఏదైనా సైనిక చర్య తీసుకోవాలంటే జపాన్ ప్రతిస్పందనను లెక్కలోకి తీసుకోకుండా ముందుకు వెళ్ళడం సాధ్యం కాదు. జపాన్ దూరశ్రేణి సైనిక సామర్థ్యం పెరుగుతున్న కొద్దీ, తైవాన్‌పై చైనా లెక్కలు మరింత సంక్లిష్టమవుతున్నాయి.

**అమెరికా వైఖరి మారింది**

ఆసక్తికరమైన విషయమేమిటంటే, 1945లో తాము విధించిన నిబంధనలకే అమెరికా ఇప్పుడు సడలింపు ఇస్తోంది. జపాన్ నిఘా వ్యవస్థను బలోపేతం చేయడం, మేలైన సమాచార మార్పిడి సామర్థ్యాలు పెంచడం, ప్రతి నిఘా నిర్మాణాన్ని మెరుగుపరచడంవంటి అంశాల్లో అమెరికా జపాన్‌కు మద్దతిస్తోంది. కారణం.. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అమెరికా ఒంటరిగా అన్నీ భరించలేదు. ఇరాన్, ఉక్రెయిన్ వంటి వివిధ యుద్ధరంగాలలో అమెరికా ఏకకాలంలో సైనిక బాధ్యతలు మోస్తున్న నేపథ్యంలో, చైనా తైవాన్‌పై దాడికి దిగితే సత్వర సైనిక జోక్యం ఎంత సాధ్యమో అనే సంశయం జపాన్‌లో పెరుగుతోంది. ఈ నేపథ్యంలో జపాన్ సొంత నిరోధక శక్తిని నిర్మించుకోవడం అనివార్యంగా మారింది.

**ఆయుధాల పరంపర**

ఈ వ్యూహాత్మక మార్పు కేవలం కాగితాలపై జరగడం లేదు. జపాన్ ఇప్పటికే ఎఫ్-35 స్టెల్త్ యుద్ధ విమానాలు, టామ్‌హాక్ క్షిపణులు, పేట్రియాట్ మరియు ఏజిస్ క్షిపణి రక్షణ వ్యవస్థలు, అపాచీ దాడి హెలికాప్టర్లువంటి అత్యాధునిక వేదికలను నిర్వహిస్తోంది. అంతేకాదు, సొంత హైపర్‌సోనిక్ ఆయుధాలు, దూర శ్రేణి క్షిపణులు, విద్యుదయస్కాంత రైల్‌గన్లు అభివృద్ధి చేస్తోంది. బ్రిటన్, ఇటలీతో కలిసి ఆరోతరం యుద్ధ విమాన కార్యక్రమం (జీసీఏపీ) ముందుకు సాగుతోంది. ఇవన్నీ కలిసి చూస్తే జపాన్ కేవలం ఆత్మరక్షణకు సిద్ధమవడం లేదు, ప్రాంతీయ శక్తిగా తిరిగి ఆవిర్భవించడానికి పునాదులు వేస్తోందని స్పష్టమవుతోంది. తాకైచి ఇటీవల "సమగ్ర జాతీయ శక్తి దృక్పథం నుండి భద్రతను పరిశీలించే నిపుణుల సమావేశం"లో మాట్లాడుతూ, మరింత అధిక రక్షణ వ్యయం, బలమైన సైనిక సామర్థ్యాల అవసరాన్ని నొక్కి చెప్పారు.

జపాన్ ఈ పరిణామమే ఆసియాలో ఆందోళన కలిగించే అంశం కూడా. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ సామ్రాజ్యవాద దాడులకు బాధపడిన దేశాలు -చైనా, కొరియా, ఇతర ఆగ్నేయాసియా దేశాలు.. ప్రస్తుత మార్పులను అనుమానంగా చూస్తున్నాయి. ముఖ్యంగా "టోక్కో" అనే రహస్య పోలీసు వ్యవస్థ 1911 నుండి 1945 వరకు నిర్వహించిన నాజీ గెస్టపో, సోవియట్ ఎన్‌కేవీడీలతో పోల్చబడిన జపాన్ నిఘా చరిత్ర దృష్ట్యా, కొత్త నిఘా సంస్థ పుట్టుక పొరుగుదేశాలకు పాత పీడకలలు గుర్తుకు తెస్తోంది. అయితే అంతర్జాతీయ వాస్తవాలు మారిపోయాయి. ఉత్తర కొరియా ఉన్మాద అణు కార్యక్రమం, చైనా దూకుడు విస్తరణవాదం, ప్రపంచవ్యాప్త ఉగ్రవాద పరిశ్రమ -ఇవన్నీ జపాన్‌ను తప్పనిసరిగా మారేలా బలవంతం చేశాయని అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. "నిరోధం అప్పుడే పని చేస్తుంది, శత్రువుకు మన సామర్థ్యంపై, మన సంకల్పంపై నమ్మకం కలిగినప్పుడు" అని తాకైచి స్పష్టంగా ప్రకటించారు.

జపాన్ పునరుజ్జీవనం ఆసియా భద్రత సమీకరణాలను మొత్తంగా తలకిందులు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. చైనాకు తల నొప్పి, అమెరికాకు ఊరట, తైవాన్‌కు పరోక్ష రక్షణ కవచం -ఇవన్నీ జపాన్ మిలటరీకరణ ఫలితాలుగా కనిపిస్తున్నాయి. శాంతిని కోరిన దేశం సురక్షితంగా ఉండాలంటే శక్తిని సమకూర్చుకోవాల్సిన అనివార్య స్థితిలో పడింది. చరిత్ర చక్రం మళ్ళీ తిరిగింది. జపాన్ మేల్కొంది. ఆసియా ఉలిక్కిపడింది!! ■



అతిగా పోటీ పడడం, ఎప్పుడూ ఇతరులతో పోల్చుకోవడం నిజంగా ఒక వ్యసనం. అలా చేస్తే మన నిజమైన లక్ష్యం పల్చబడుతుంది. పక్కవారి ఎదుగుదలపైనే ఫోకస్ పెడితే, మనపై మనకు నమ్మకం పోతుంది. సందేహాలు మొదలవుతాయి. తప్పుడు ప్రశ్నలు, తప్పుడు సమాధానాల.. మిశ్రమం నుండి గందరగోళం మాత్రమే మిగులుతుంది. అలాంటి పరిస్థితి నుండి బయటపడటానికి ఒకటే ఉపాయం. ఇతరులతో కాకుండా, నిన్నటి నీతో మాత్రమే పోటీ పడటం, పోల్చుకోవడం. నిన్న నువ్వు ఎక్కడ ఉన్నావో, ఈరోజు ఎక్కడ ఉన్నావో బేరీజు వేసుకో. ఆ మార్పు, ఆ పురోగతే నిజమైన విజయం. ఎందుకంటే, విజయానికి చేరడానికి ఒక్కొక్కరిదీ ఒక్కో మార్గం.. ఒక్కో శైలి ఉంటుంది. సో, నీ శైలి నీదే. నీ సక్సెస్ నీదే!!

-మహాదేవ

**వింతల్లో వింతలు**

# సాగర నగరి!



ఈ ఫ్రీడమ్ షిప్ ఒక మైలు పొడవున్న సముద్ర నగరం! 80,000 మంది కూడా నివసించగలిగే భారీ ఓడ కేవలం సువిహారయాత్ర కాదు -ఇది స్వయంపూర్ణ నగరం. ఆసుపత్రి, విద్యాలయాలు, బ్యాంకులు, దుకాణాలు, రెస్టారెంట్‌లు అన్నీ నౌక లోపలే. 1990లో మొదలైన ఈ కల, కల్పనకు.. ఎట్టకేలకు భౌతిక రూపమిచ్చారు ఇంజనీర్లు. ఫ్రీడమ్ క్రూజ్ లైన్ కంపెనీ ఇంజనీర్ల కలను సాకారం చేయడానికి ఆర్థికంగా సహకరించింది. 16 బిలియన్ డాలర్లు వెచ్చించి తయారు చేసిన ఈ ఓడకు మరి ఏ ఓడా సరిపోలదట. అణు శక్తితో నడిచే ఈ సాగర నగరి -కంటిముందున్న ఓ అద్భుతమనే అనుకోవాలి.



# 'రాకా'తోనూ శ్రీవల్లి?

'పుష్ప రాజ్ శ్రీవల్లి' జోడీ మరోసారి వెండితెరపై కనిపించనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. అల్లు అర్జున్, దీపికా పదుకొణె కాంబోలో రూపొందుతున్న చిత్రం 'రాకా'. ఇందులో రష్మిక నటించనున్నారని టాక్ వినిపిస్తోంది. త్వరలోనే ముంబయిలో ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్లో రష్మిక కూడా పాల్గొననున్నారట. 'పుష్ప'లో వీరిద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. రష్మికతోపాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నట్లు సమాచారం. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుక్ ఖాన్ ఈ సినిమాలో ముఖ్య పాత్రలో కనిపించనున్నారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయాలపై చిత్ర బృందంనుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. త్వరలోనే అట్లీ, అల్లు అర్జున్, దీపికా పదుకొణె ఓ ఈవెంట్‌కు హాజరవుతారని.. అందులో షారుక్ ఈ సినిమాకు సంబంధించిన ఓ కీలక అప్డేట్ పంచుకుంటారని వార్తలు వచ్చాయి. రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ ఏడాది చివరకు షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని చిత్ర బృంద భావిస్తోంది.

# భాగ్యరాజ్ కన్నుమూత



చిత్రపరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, దర్శకుడు కె.భాగ్యరాజ్ (73) కన్నుమూశారు. గుండెపోటుతో ఈ రోజు ఉదయం చెన్నైలో తుదిశ్వాస విడిచారు. 75 సినిమాల్లో నటించిన భాగ్యరాజ్, 25 సినిమాలకు దర్శకత్వం వహించారు. కె.భాగ్యరాజ్ పూర్తి పేరు కృష్ణస్వామి భాగ్యరాజ్. 1953లో తమిళనాడులో జన్మించిన ఆయన దర్శకులు జి రామకృష్ణన్, భారతీరాజాలకు అసిస్టెంట్‌గా కెరీర్ ప్రారంభించారు. భారతీరాజా చిత్రాలకు స్క్రిప్ట్ రైటర్‌గా పనిచేశారు. 1979లో 'సువరిల్లద చిత్తిరంగల్' అనే తమిళ చిత్రంతో దర్శకుడిగా అరంగేట్రం చేశారు. నటి ఊర్వశి, ఆమె సోదరి కల్పనలను ఇండస్ట్రీకి పరిచయం చేశారు. తమిళ సినిమా '10 వెయతినిలె (తెలుగులో పదహారేళ్ల వయసు)'లో తొలిసారి వెండితెరపై కనిపించిన ఆయన.. ఎన్నో చిత్రాలతో అలరించారు. భాగ్యరాజ్ కేవలం నటుడు, దర్శకుడిగానే గాక, కథా రచయితగా, సంగీత దర్శకుడిగా బహుముఖ ప్రజ్ఞను చాటారు. 1983లో వచ్చిన ఐకానిక్ చిత్రం 'ముందనై ముడిచ్చు' (తెలుగులో -మూడుముళ్లు) చిత్రానికిగాను ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డు అందుకున్నారు. సినీ రంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 2014లో సైమా జీవిత సాఫల్య పురస్కారం లభించింది. ఆయన రాసిన ఎన్నో అద్భుతమైన కథలు హిందీ, తెలుగువంటి ఇతర భాషల్లో రీమేక్ అయి ఘనవిజయం సాధించాయి. అమితాబ్ బచ్చన్ నటించిన 'ఆఖరి రాస్తా', అనిల్‌కపూర్ నటించిన 'వో 7 దిన్' చిత్రాలకు ఆయనే కథ అందించారు. ఇటీవలే తెలుగులో వచ్చిన '35 చిన్న కథ కాదు', 'కుబేర' వంటి చిత్రాల్లో కూడా ఆయన కీలక పాత్రలు పోషించారు. స్క్రీన్‌ప్లేలో మాంత్రికుడిగా పేరుగాంచిన భాగ్యరాజ్ మృతి తమిళ చిత్రసీమకు తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.




రాశి సింగ్

# క్లాస్ మాస్ కామెడీ యాక్షన్.. వెంకీ



స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ త్వరలోనే వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నాడు. ఫ్యామిలీ ఆడియన్స్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా పేరొందిన ఆయన, ఈసారి నలుగురు టాప్ దర్శకులతో నాలుగు వేర్వేరు జోనర్లలో సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద మరోసారి విక్టరీ జెండా ఎగరేసేందుకు లైనప్ సెట్ చేసుకున్నాడు. ఈ క్రేజీ లైనప్‌లో తొలుత మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో 'ఆదర్శ కుటుంబం' సినిమాను రూపొందిస్తున్నారు. త్రివిక్రమ్ మార్క్ మ్యాజిక్, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో ఈ చిత్రం ఉండనుంది. దీంతోపాటు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఒక ఫుల్ లెంగ్త్ కామెడీ మల్టీస్టారర్ చిత్రాన్ని ఇటీవల ప్రారంభించారు. ఇక ఈ సినిమాల తర్వాత 'బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో ఒక భారీ యాక్షన్ డ్రామాను వెంకీ చేయనున్నాడట. అటు మాస్ ఆడియన్స్‌ను ఉర్రూతలూగించడానికి దర్శకుడు బాబీతో వెంకీ త్వరలో ఓ పక్కా మాస్ ఎంటర్‌టైనర్‌ను ప్లాన్ చేస్తున్నాడట. ఇలా క్లాస్, మాస్, కామెడీ మరియు యాక్షన్ జోనర్లతో వెంకటేష్ చేస్తున్న సరికొత్త ప్రయోగం టాలీవుడ్‌లో సరికొత్త సంచలనంగా మారనుంది.

# దిల్ రాజు ఏమన్నారంటే..!

టాలీవుడ్ స్టార్ హీరోల పారితోషికాలు పెరగడం వల్ల సినిమాల బడ్జెట్లు భారీగా ఎక్కువవుతున్నాయి. దీనిపై నిర్మాత దిల్ రాజు తాజాగా కొన్ని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. రూ.300 కోట్ల బడ్జెట్ సినిమాలో 35-40 శాతం కేవలం హీరో రెమ్యునరేషన్‌కే సరిపోతుందని ఆయన అన్నారు. తమ ఇమేజ్ దెబ్బతింటుందనే భయంతో టాప్ హీరోలు పారితోషికాలు తగ్గించుకోవడం లేదని ఆయన తెలిపారు. ఈ క్రమంలో బాలీవుడ్ హీరోల పనితీరును ఆయన ఉదాహరణగా చెప్పారు. అక్కడ స్టార్స్ అందరూ ముందస్తు రెమ్యూనరేషన్ కాకుండా 'ప్రాఫిట్ షేరింగ్' (లాభాల్లో వాటా) పద్ధతిని పాటిస్తున్నారని, మన టాలీవుడ్‌లో కూడా ఈ విధానం రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అక్షయ్ కుమార్ ఒకప్పుడు రూ.130 కోట్లు తీసుకునేవారని, కానీ మార్కెట్ పరిస్థితులవల్ల ఇప్పుడు ఆయన కూడా లాభాల్లో వాటా తీసుకుంటున్నారని దిల్ రాజు పేర్కొన్నారు. ఈ మోడల్ వల్ల నిర్మాతలకు భారం తగ్గి, హీరోలలో కూడా బాధ్యత పెరుగుతుందని ఆయన వివరించారు.



# మా ఇంటి బంగారం.. సీక్వెల్ ఉంది

సమంత హీరోయిన్‌గా, నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. ఈ సంచలన విజయం అందించిన ఉత్సాహంతో చిత్ర యూనిట్ వైజాగ్‌లో గ్రాండ్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ వేదికపై చిత్ర రచయిత, సమంత భర్త రాజ్ నిడిమోరు మాట్లాడుతూ.. మరో రెండేళ్లలో ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు ప్రకటించారు. మొదట ఆయన ప్రేక్షకులను అడగ్గా, ఆడియన్స్ నుండి వచ్చిన భారీ రెస్పాన్స్ చూసి పార్ట్-2ని అధికారికంగా కన్ఫర్మ్ చేశారు. ఇప్పటికే తన మైండ్‌లో ఒక ఐడియా ఉందని, సేమ్ టీమ్‌తోనే ఈ సీక్వెల్ ఉంటుందని రాజ్ తెలిపారు. ఒక సినిమాకు పార్ట్-2 చేయాలనే ఇన్‌స్పిరేషన్ తనకు కలగడం ఇదే తొలిసారి అని, రాబోయే చిత్రం డబుల్ ఫన్, డబుల్ ఎక్సైట్‌మెంట్‌తో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.



# రజనీని లాగడమే బాధాకరం!

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌పై రజనీకాంత్ అసూయపడుతున్నారంటూ సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై నటుడు విష్ణు విశాల్ తీవ్రంగా స్పందించారు. ఈ వివాదంపై రజనీకాంత్ స్వయంగా వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి తీసుకువచ్చారని అన్నారు. తన తాజా చిత్రం 'మట్టి కుస్తీ2' ప్రమోషన్లలో భాగంగా మాట్లాడిన విష్ణు విశాల్, సెలబ్రిటీలపై సోషల్ మీడియాలో వచ్చే వార్తలపై మండిపడ్డారు. తలైవా స్వయంగా తనకు విజయ్‌పై ఎలాంటి అసూయ లేదని చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడినందుకు చాలా బాధగా ఉందన్నారు.

"నాలుగు రోజులు మౌనంగా ఉంటే ఊహాగానాలు రాసేస్తారు. రజనీకాంత్ కొన్ని విషయాల్లో మౌనంగా ఉన్నందుకు ఆయనను నిందించారు. ఆ తర్వాత మైక్ ముందుకు వచ్చి వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి తీసుకొచ్చారు. ఆయన కెరీర్‌లో సాధించిన విజయాల తర్వాత కూడా ఆయనకు అసూయ ఉందని ఎలా అనగలరు? ఇది చాలా బాధాకరం" అని అన్నారు. సినిమా రంగంలో ఉండే వృత్తిపరమైన గౌరవాన్ని, వ్యక్తిగత శత్రుత్వంగా మార్చి చూడొద్దని విష్ణు విశాల్ విజ్ఞప్తి చేశారు. విజయ్ సీఎం అయ్యాక రజనీకాంత్ శుభాకాంక్షలు చెప్పకపోవడం తీవ్ర చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. దీనిపై రజనీ మీడియాతో మాట్లాడుతూ.. 'విజయ్ సీఎం అయితే నాకు ఎందుకు అసూయ ఉంటుందని' అన్నారు. తాజాగా తాను ఏం మాట్లాడినా.. తప్పుగా అర్థం చేసుకుంటున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు.



# 'ఇరుముడి' కట్టుతో రానున్న రవితేజ

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'ఇరుముడి' ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న సినిమాతో రవితేజ బాక్సాఫీస్ దగ్గర సాలిడ్ హిట్ అందుకోవడం ఖాయమని ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ సినిమాను భక్తి మరియు ఎమోషన్స్ కలబోతగా తెరకెక్కిస్తున్నారు. కాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ సాంగ్ 'ఇరుముడి కట్టు'ను జూన్ 29న ఉదయం విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. పాట సినిమాపై అంచనాలను మరింత పెంచేలా ఉంటుందని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, ఆయన ఈ సినిమా పాటలపై అభిమానుల్లో అంచనాలు రెట్టింపు చేస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. సీనియర్ నటుడు సాయి కుమార్, బేబీ నక్షత్ర కీలక పాత్రల్లో నటిస్తుండగా ఈ చిత్రాన్ని ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ రెడీ అవుతున్నారు.

